


RNI : APBIL/2023/86665

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 291 | శుక్రవారం 29 నవంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 291 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 29 FRIDAY NOVEMBER 2024 PAGES : 8 Rs :2-00

# ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన హేమంత్ సోరెన్

- 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన సోరెన్
- ప్రమాణం చేయించిన గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్
- కార్యక్రమానికి హాజరైన కూటమి నేతలు



న్యూఢిల్లీ : ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. దీంతో హేమంత్ సోరెన్ రాష్ట్ర 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని మొరహాబాద్ మైదానంలో గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ ఆయనతో ప్రమాణం చేయించారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ తదితరులు హాజరయ్యారు.హేమంత్ సోరెన్ నాలుగోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ఏడాది ప్రారంభంలో భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అతనిని అరెస్ట్ చేసింది. సీఎం పదవికి రాజీనామా చేసిన అతను ఐదు నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో 81 స్థానాలు ఉండగా జేఎంఎం 34 చోట్ల విజయం సాధించింది. బీజేపీ 21, కాంగ్రెస్ 16, ఆర్జేడీ 4, సీపీఐ(ఎంఎల్)(ఎల్) 2, ఏజేఎస్‌యూపీ, లోక్ జన శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్), జేఎల్‌కేఎం, జేడీయూ పార్టీలు ఒక్కో సీటు చొప్పున గెలిచాయి.

# రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితులు నెలకొన్నాయి: జగన్

- రాష్ట్రం తిరోగమనంలో వెళుతోందన్న జగన్
- ఎక్కడ చూసినా పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని విమర్శ
- వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగిందన్న జగన్



అమరావతి: చంద్రబాబు పాల నలో రాష్ట్రంలో బాధాకరమైన పరిస్థితు లు నెలకొన్నాయని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను అమలుచేయడం లేదని అన్నారు. వైసీపీ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని... ప్రతి ఇంటికి మంచి చేశామని తెలిపా రు. కూటమి పాలనలో ఆ ప్రగతి వెనక్కి వెళుతోందని చెప్పారు. రాష్ట్రం తిరోగమనంలో ఉందని... రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా పేకాట క్లబ్ లు కనిపిస్తున్నాయని జగన్ అన్నారు. లిక్కర్, ఇసుక స్కామ్ లు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రజలకు మంచి చేయాలని ప్రతి అడుగు వేశామని చెప్పారు. వివక్ష లేకుండా ప్రతి పథకాన్ని ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేశామని తెలిపారు. రాష్ట్రానికి ఉన్న ఆదాయం కాకుండా... ఇంకా అదనపు ఆదాయం వచ్చేలా చేయడాన్ని సంపద సృష్టి అంటారని జగన్ చెప్పారు. వైసీపీ హయాంలో సంపద సృష్టి జరిగిందని తెలిపారు. మూడు పోర్టుల నిర్మాణం వేగంగా జరిగిందని చెప్పారు. ఆ పోర్టుల నిర్మాణం పూర్తి కావచ్చిందని... వీటి వల్ల ఆదాయం పెరుగుతుందని, ఉద్యోగాలు వస్తాయని తెలిపారు.

# రాజ్యసభకు మెగా బ్రదర్ నాగబాబు!



అమరావతి: జన సేన నేత, మెగా బ్రదర్ నాగ బాబు త్వర లోనే రాజ్యసభకు వెళ్లబో తు న్నారా? ఈ ప్రశ్నకు అవుననే సమా ధానం వినిపిస్తోంది. వైసీపీకి చెంది న ముగ్గురు రాజ్య సభ సభ్యు లు మోపిదేవి వెంకట రమ ణ, బీదా మస్తాన్‌రావు, ఆర్. కృష్ణయ్య వేర్వేరు కార ణాలతో రాజీనామా చేయ డంతో ఎన్నికలు అనివార్యమ య్యా యి. వచ్చే నెలలో ఎన్నికలు జరగనుండగా, జనసేన నుంచి నాగబా బును పెద్దల సభకు పంపాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో ఉండగానే ఈ విషయంపై క్లారిటీ వచ్చినట్టు తెలిసింది. వచ్చే నెల మూడో తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా 10న ముగుస్తుంది. 13 వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవచ్చు. డిసెంబర్ 20న పోలింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో కూటమి ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో మెజార్టీ ఉండడంతో ఎన్నికలు జరగనున్న మూడు రాజ్యసభ స్థానాలూ కూటమికి దక్కడం ఖాయంగా కనిపిస్తోంది. ఒక్క అభ్యర్థి రాజ్యసభకు ఎన్నిక కావాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. వైసీపీకి ప్రస్తుతం ఉన్నది 11 మందే. ఈ నేపథ్యంలో వైసీపీ ఈ ఎన్నికల బరిలో నిలిచే అవకాశం దాదాపు లేనట్టే.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలి

## రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు



రాయల్ జర్నలిజం,బాపట్ల ,నవంబర్ 28 : విద్యా ర్థుల ప్రగతి పై నిర్వహించే తల్లిదండ్రుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయ రామరాజు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో విద్యాశాఖ కమిషనర్ బుధవారం బాపట్లకు చేరుకున్నారు. సీఎం పర్యటనపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కు హాజరయ్యే మున్సిపల్ పాఠశాలను సందర్శించారు. పాఠశాల ఆవరణలోని ప్రతి తరగతి గదిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తో కలిసి ఆయన పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి, విద్యా బోధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠ శాలలోని ఆయా భవనాలు, తాగునీటి వసతి, మరు గుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ, హెల్త్ కార్డుల జారీ ప్రక్రియను ఆయన పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యట నను జయప్రదం చేయాలని అధికా రులను ఆయన ఆదేశించారు. ప్రధానం గా విద్యార్థుల ప్రగతి పై అధి కారులు దృష్టి సారిం చాల న్నారు. విద్యార్థుల్లో స్ఫూర్తినిం పడానికి ఉన్నత స్థాయికి ఎదిగిన ఈ పాఠ శాలకు చెందిన పూర్వ విద్యార్థులను ఆహ్వానిం చాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌ కర్యాలు లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశా నికి వారిని ఘనంగా ఆహ్వానిస్తున్నట్లు చెప్పా రు. పాఠశాలలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకుని కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కవాతు మైదానంలో సిద్ధం చేసిన హెలిప్యాడ్, పాఠశాలకు చేరుకునే మార్గంపై చర్చించారు. తదుపరి పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఆయన వెంట సమగ్ర శిక్ష అభియాన్ ఎస్ పి డి శ్రీనివాసరావు,అదనపుఎస్పీ విఠలేశ్వర్, విద్యాశాఖ ఆర్ జె డి, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, వివిధశాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.




# కేరళ సంప్రదాయ చీరను ధరించి ఎంపీగా ప్రియాంక ప్రమాణస్వీకారం..



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీగా ప్రియాంకా గాంధీ ప్రమణస్వీకారం చేశారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఆమె చేత ప్రమాణస్వీకారం చేయిం చారు. భారత రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రియా ంక ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ ఓనం చీరను ధరించి ఆమె పార్లమెంటుకు వచ్చారు. సోదరుడు రాహుల్ గాంధీ ఆమెను పార్లమెం టుకు తోడ్కొని వచ్చారు. ఇటీవల వయనాడ్ లోక్ సభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ప్రియాంక ఘన విజయం సాధించారు. 4.10 లక్షల భారీ మెజార్టీతో ఆమె జయకేతనం ఎగురవేశారు. ఆమెకు మొత్తం 6.22 లక్షల ఓట్లు పడ్డాయి. నాందేడ్ ఉపఎన్నికలో గెలుపొందిన కాంగ్రెస్ నేత రవీంద్ర వసంతరావ్ చవాన్ కూడా ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీ కారాల కార్యక్రమం ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో సభను మధ్యాహ్నం 12 వరకు స్పీకర్ వాయిదా వేశారు. రాజ్యసభ కూ డా మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది.

# పంటకు మద్దతు ధర కల్పిస్తాం..రైతులెవరు దళారులను ప్రోత్సహించవద్దు : మంత్రి మనోహర్



అమరావతి : రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తాం అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లాలో ఆయన పర్యటించారు. పామర్రు, గుడివాడ నియోజకవర్గాల్లో రోడ్లపై ఆరబోసిన ధాన్యపురాశులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ.. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతుందంటూ వారికి భరోసా ఇచ్చారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ౼% ధాన్యం విక్రయాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు భరోసా కల్పిస్తున్నాం. రైతులకు నమ్మకం కలిగించేలా.. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళమని మేము అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. గతంలో ఎన్నడూ లేని విధంగా.. ధాన్యం విక్రయించిన 24 గంటల్లో.. రైతుల ఖాతల్లో నగదు జమ చేస్తున్నాం. 24 శాతం తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసేలా మిల్లర్లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చాం. రైతుల ఆందోళన దృష్టిలో ఉంచుకొని.. సాయంత్రానికల్లా గుడివాడలో 30 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం. మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీ ఇబ్బందులు తలెత్తకుండా.. బకాయి నిధులు విడుదల చేశాం. కొత్త ఆలోచనతో 1:2 నిష్పత్తిలో రైతులకు బ్యాంక్ గ్యారంటీ వెసులుబాటు కల్పించాం. రైతు సహాయ కేంద్రాలను సంప్రదిస్తే.. కల్లాల వద్దకే గోనేసంచెలు.. రవాణా వాహనాలను పంపించేలా ఏర్పాటు చేశాము' అని అన్నారు. అయితే ప్రభుత్వం ఇన్ని ఏర్పాట్లు చేసినా.. రైతులెవరు దళారులను ప్రోత్సహించవద్దు అని మంత్రి మనోహర్ సూచించారు.

# ఎడిటోరియల్

## సరైన సమయంలో

ఒకవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ, మరోవైపు తామే దాని పరిరక్షకులమని చెప్పుకుంటూ దేశ ప్రజల్లో మితవాద శక్తులు అయోమయాన్ని సృష్టిస్తున్న వేళ రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్టు పదాల వినియోగంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పు చారిత్రాత్మకమైనది. ఈ తీర్పుతో మతవాద, మితవాద శక్తుల బండారాన్ని మరోసారి దేశ ప్రజల ముందు అత్యున్నత న్యాయస్థానం బట్టబయలు చేసింది. దేశ ప్రజలందరి స్వేచ్ఛకు, భద్రతకు, గౌరవప్రదమైన జీవనానికి పూచీ ఇచ్చే ఈ పదాల వినియోగంపై అభ్యంతరాలు అర్థరహితమని తేల్చిచెప్పింది. రాజ్యాంగ వజ్రోత్సవాలకు ఒక్క రోజు ముందు అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును ప్రకటించింది. అయితే, నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అట్టహాసంగా నిర్వహించిన వజ్రోత్సవాల్లో సుప్రీం తీర్పు ఊసు నామమాత్రంగా కూడా లేకపోవడం, ఆ స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లే సంకల్పం కొంచెం కూడా కనిపించకపోవడం గమనార్హం.దేశ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన సందేశంలోగానీ, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో మోడీ చేసిన ప్రసంగంలోగాని ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం యాదృచ్ఛికం కాదు. కీలకమైన ఈ అంశంపై బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌ల వైఖరికి, రాజ్యాంగానికి, దేశ ప్రజలకు పొంచి ఉన్న ముప్పునకు ఈ మౌనాన్ని సంకేతంగానే భావించాలి.నిజానికి రాజ్యాంగ పీఠికలోని 'లౌకిక..సోషలిస్టు' పదాలపై మితవాద శక్తుల దాడి ఇప్పటిది కాదు. అలాగే ఈ పదాల వినియోగాన్ని ప్రశ్నించే ప్రయత్నాలను సుప్రీంకోర్టు తిరస్కరించడమూ కొత్త కాదు. పీఠికను సవరించే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదంటూ రాజ్యసభ మాజీ సభ్యుడు సుబ్రమణ్య స్వామి, న్యాయవాది అశ్విని ఉపాధ్యారు విడివిడిగా దాఖలు చేసిన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజరు కుమార్ ధర్మాసనం తోసిపుచ్చింది. పార్లమెంటుకు ఉన్న రాజ్యాంగ సవరణ అధికారం ప్రవేశికకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. మన రాజ్యాంగం సజీవంగా, చలనశీలతను కలిగి ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారని ధర్మాసనం పేర్కొంది. అదే సమయంలో కేశవానంద భారతి కేసులో పేర్కొన్న రాజ్యాంగ మౌలిక స్వరూప (బేసిక్ స్ట్రక్చర్) అంశాన్ని ప్రస్తావించింది. ప్రభుత్వాలు ఎటువంటి ఆర్థిక విధానాలు అనుసరించాలన్నది రాజ్యాంగం నిర్దేశించలేదని, అదే సమయంలో అందరికీ సమాన అవకాశాలు, సమానత్వం ఉండాలన్న రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షను సోషలిస్టు అనే పదం తెలియచేస్తుందని ధర్మాసనం వివరించింది. ప్రభుత్వానికి సొంత మతం ఉండదని, అన్ని మతాల వారు సమానమే అని ప్రజలందరికి సమాన హక్కులు వర్తిస్తాయని, ప్రభుత్వానికున్న లౌకిక స్వభావం ప్రజల మత విశ్వాసాల ఆచరణను అడ్డుకోకూడదని పేర్కొంది. ప్రభుత్వం ఏ మతానికీ మద్దతివ్వకూడదని, అలాగే ఏ మతాన్ని వ్యతిరేకించకూడదని ధర్మాసనం దిశా నిర్దేశం చేసింది. ఇప్పుడే కాదు, 1994 నాటి ఎస్‌ఆర్ బొమ్మయ్ కేసులో సెక్యులరిజాన్ని రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగంగా సుప్రీంకోర్టు పేర్కొంది. వివక్ష లేకుండా అన్ని మతాల వారికి సమాన అవకాశాలు, భద్రత కల్పిస్తామని సెక్యులరిజం అనే పదం తెలుపుతుందని మరో కేసులో వివరించింది. 1978లోని ఫ్రాన్సిస్ కొరోలి వర్సెస్ యు.టి ఆఫ్ ఢిల్లీ, 1996లో జాతీయ మానవ హక్కుల కమిషన్ దాఖలు చేసిన పిటిషన్‌లోనూ, 2002లో అరుణా రారు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులోనూ అత్యున్నత న్యాయస్థానం ఇదే వైఖరిని పదేపదే చెప్పింది.'భారత ప్రజలమైన మేము..'అంటూ ప్రారంభమయ్యే పీఠిక మన రాజ్యాంగపు ఆత్మ! సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాటపు సంఘర్షణ, దాని లక్ష్యాలు, దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు దానిలో ఇమిడి ఉన్నాయి. స్వాతంత్ర్య పోరాటంతో ఏ మాత్రం సంబంధంలేని మితవాద శక్తులు ఆ పోరాట ఫలాలను ధ్వంసం చేయడానికి అదేపనిగా ప్రయత్నాలు చేస్తున్నాయి. దోపిడికి అన్ని విధాల అనుకూలించే మనువాద భావజాలాన్ని రుద్దడమే వారి లక్ష్యం. ఆ ప్రయత్నాలను ప్రతిఘటించి సమానత్వం, సామాజిక న్యాయం, లౌకికతత్వాన్ని పెంపొందించే రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం.

# అనగారిన వర్గాల ఆశా జ్యోతి పూలే



రాయల్ జర్నలిజం లక్కిరెడ్డిపల్లె నవంబర్28( అన్నమయ్య జిల్లా): లక్కీరెడ్డిపల్లి లో మహాత్మా త్యోతీ రావ్ పూలే 133 వ వర్ధంతిని బిసి వేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు ఈకార్యక్రమంలో బిసి నాయకులు విజయభా స్కర్ పాల్గొని పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ పూలే గారు సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల , అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి వారిని చైతన్య పరిచిన మహానుభావుడు గొప్ప సంఘ సంస్కర్త,అన్నారు మహిళలు చదువుకుంటే ఆకుటుంభం బాగుపడుతుంది అని భావించి మహిళలకు పాఠశాలలు స్థాపించి తన భార్యతో చదువులు నేర్పించిన పుణ్యదంపతులు పూలే దంపతులు వారు ప్రజలకోసంవారు చేసిన త్యాగాలు మరువలేనివి అన్నారు ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి రామచంద్రయ్య, సుబ్బ రాయుడు,నాగిరెడ్డి పురుషోత్తం,గంగరాజు,మణికంఠ, రామాంజి, చరణ్ కుమార్, సతీష్ కుమార్ మొదలగువారు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



రాయల్ జర్నలిజం, రాయచోటి, నవంబరు 28: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా90 వసంతాల సందర్భంగా గురువారం రాయచోటిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రిజర్వు బ్యాంకు,జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=బీ×%) తన 90వ సంవత్సర సేవను స్మారక కార్యక్రమాల శ్రేణితో గుర్తించిందన్నారు. ఆర్థిక స్థిరత్వానికి మాత్రమే కాకుండా స్థిరమైన అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణకు కూడా ఆర్బిఐ తన నిబద్ధతను చాటడమైందన్నారు. అనంతరం జామ, మామిడి, నిమ్మ, జాము (నేరేడు) మరియు సపోటాతో సహా వివిధ రకాల ఫలాలను ఇచ్చే మొక్కలు నాటబడ్డాయని తెలిపారు. ఇది దీర్ఘకాలిక పర్యావరణ ప్రయోజనాలు మరియు సమాజ సంక్షేమంపై సంస్థ దృష్టికి ప్రతీక అన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి మరియు జీవవైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి గ్రీన్ కవర్‌ను పెంచడం యొక్క ప్రాముఖ్యతను కూడా ప్లాంటేషన్ డ్రైవ్ నొక్కి చెప్పిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోరిజర్వ్ బ్యాంక్ ప్రతినిధి నవీన్ చిరినెల్లి, ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ భాష, జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ప్రతినిధులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అడవికి పోవు పశువుల ఓనిమి దారి ఇరువైపుల ఆక్రమణ



రామసముద్రం నవంబర్ 28 రాయల్ జర్నలిజం. మండలంలోని అజ్జమ రెడ్డి పల్లి పల్లి గ్రామం గ్రామస్తులు అడవికి పోవు పశువుల ఓనిమి దారి ఇరువైపుల ఆక్రమణ పై అజ్జమ రెడ్డి పల్లి గ్రామస్తుల కథనం మేరకు మా గ్రామం నుండి కాటమరాజు గుడి మరియు అడవికి పోవు పశువు (దారి) మా పూర్వీకుల కాలం నుండి ఉన్నది. ఆ దారి గుండా వ్యవసాయ భూముల వద్దకు పోవుటకు పంటలు పండిన ఇండ్లకు రవాణా చేసుకోవడం, ఎరువులు తోలుకోవటం పశువులు గొర్రెలు మేకలు తోలుకొని అడవికి పోయి మేపుకొని రావటం జరుగుతూ ఉంది. ప్రస్తుత కొందరు పశువుల ఓనిమిని ఇరువైపులా కొంతమంది. ఆక్రమించుకొని దారికి ఇబ్బంది కలిగిస్తున్నారు. అని రామసముద్రం మండల తహసీల్దార్ కి రిజిస్టర్ పోస్టు ద్వారా తెలపమని తెలిపారు. కానీ ఎవ్వరు పశువుల ఓనమిని పర్యవేక్షించలేదని ఇకనైనా దయచేసి రెవెన్యూ అధికారులు ఈ సమస్యపై క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు తెలిపారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహణ



రామసముద్రం.నవంబర్ 28 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ మట్లవారిపల్లె లోని జిల్లా ఉన్నత పాఠశాల యందు గురువారం హెచ్ ఎం బాల సుబ్రమణ్యం ఆధ్వర్యంలో విద్యా ర్థులకు బాల్య వివాహాల నిర్మూ లన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భం గా ఆయన మాట్లా డుతూ బా ల్యవివాహాలు చట్టరీ త్య నేర మని, చిన్న వయసులో పెళ్లి చే యడం వలన బాలికల విద్య, ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందన్నారు . విద్యా ర్థుల చేత ప్రతిజ్ఞ చేయి ంచారు. ఈ కార్య క్రమంలో హె చ్ఎం బాల సుబ్రహ్మణ్యం, సెక్రటరీ సురేంద్రబాబు, కృష్ణమూర్తి గణిత, శివ శంకర్ నాయుడు, బాగ్యలక్ష్మి స్వప్న,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాగి డ్రైవ్ చేస్తే తాటతీస్తా ఎస్సై వెంకటసుబ్బయ్య



రామసముద్రం.నవంబర్ 28 రాయల్ జర్నలిజం:రామసముద్రం మండల కేంద్రం లో ని కర్ణాటక భార్డర్ లో వాహనాలు తనిఖీ నిర్వహించారు.గురు వారం రాత్రి కర్ణాటక భార్డర్ నుంచి వచ్చే వాహనా లను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై తెలిపారు.వాహనాలు తనిఖీ లో పాల్గొన్నా ఎస్సై వెంకటసుబ్బయ్య,హెడ్ కానిస్టేబుల్ గంగిరెడ్డి, కిరణ్,కిరణ్ యాదవ్, వికోట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పంచాయితీలను తనిఖీ చేసిన.... డివిజనల్ అధికారి



రాయల్ జర్నలిజం (కాకుమాను) పంచాయతీ స్థాయి అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని తెనాలి డివిజనల్ అభివృద్ధి అధికారి సుజాత అన్నారు. మండల పరిధిలోని అప్పాపురం, రేటూరు గ్రామాల్లో జరుగుచున్న NPCI, జియోటేగింగ్, హౌస్ హోల్డ్ మ్యాపింగ్ ఇతర సర్వే ల ప్రగతి పరిశీలించారు, సిబ్బంది పని తీరు, అటెండెన్స్ ల పరిశీలించి సర్వే 100% పూర్తి చేయుటకు సూచనలు, సలహాలు తెలిపారు. విధిగా ప్రతి రోజు టైం కు ముందే విధులకు హాజరై ప్రజల అవసరమైన సేవలు అందించి ప్రభుత్వ ప్రతిష్ట ను పెంచి, బాధ్యత తో సిబ్బంది కి కేటాయించిన టార్గెట్స్ పూర్తి చేయాల్సిన బాధ్యత కార్యదర్శులదే అని ఆదేశించారు. ఈ విజిట్ DLDO సుజాత తో విస్తరణ అధికారి %షష్ట్ర%. రవి బాబు, పంచాయతి సెక్రటరీ లు, అప్పపురం, కాకుమాను, కొమ్మూరు, జు.అసిస్టెంట్ లు రామస్వామి, నాగూర్ వలి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# రామసముద్రం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా రవి



రామసము ద్రం. నవంబర్ 28 కాయలు జర్నలిజం: అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించిన యం.రవి మదనపల్లి రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురంలో విధులు నిర్వహిస్తున్న యం. రవి ని రామసముద్రం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా నిర్ధారించారు. ఈ సందర్భంగా మేనేజర్ యం. రవి మాట్లాడుతూ ఖాతాదారులకు బ్యాంక్ సిబ్బంది అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని మేనేజర్ పర్యవేక్షణ రైతులకు డ్వాక్రా మహిళలకు లోన్లు కావాలనుకునేవారు నేరుగా బ్యాక్ మేనేజర్ ని కలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ ప్రకాష్ రత్నం బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# గంగమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం పూజ



లక్కిరెడ్డిపల్లి రాయల్ జర్నలిజం నవంబర్28( అన్నమయ్య జిల్లా) అనంతపురం గ్రామంలో వెలిసి ఉన్న గంగమ్మ తల్లి ఆలయం నందు బుధవారం రాత్రి వేణు వెంకటరమణ వెంకటేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో అనంతపురం ఈడిగ పల్లె చెందిన అయ్యప్ప స్వామి భక్త బృందం అంగరంగ వైభవంగా అంబులంపూజను నిర్వహించారు అధ్వర్యంలో అంబులం పూజ నిర్వహించారు గురు స్వాములు అందరూ శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామికి అభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. అంబులం పూజ కార్యక్రమం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం భక్తులను బాగా ఆకట్టుకొంది. అయ్యప్పకు వినాయకునికి, సుబ్రమణ్యం స్వామి విగ్రహాలు ప్రత్యేక అలంకరణ చేశారు.అయ్యప్ప స్వామి గురు స్వాముల భక్తి పాటలతో అనంతపురం గంగమ్మ తల్లి ఆలయము చుట్టుపక్కల పులకరించింది. అంబులం పూజలో ఏర్పాటుచేసిన 18 మెట్ల మండపం అయ్యప్ప స్వామి భక్తులను ఎంతగానో ఆకర్షించింది. పూజ అనంతరం కార్యక్రమం నిర్వహించిన కుటుంబ సభ్యులు స్వాములకు బిక్ష ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మనీ,అంజి, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం




**రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**


**మల్లకాటిపల్లెలో "గుంతల రహిత రోడ్ల" కార్యక్రమంలో భాగంగా రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభించారు**

రాయల్ జర్నలిజం వైయస్సార్ జిల్లా, నవంబర్ 28: రాష్ట్ర వ్యాప్తంగా గోతులు పడిన రహదారులకు మరమ్మతులు చేపట్టి గుంతల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం ఒంటిమిట్ట మండలం మల్లకా టిపల్లెలో పాట్‌హోల్ ఫ్రీ ఏపీ కార్యక్రమం (గుంతల రహిత రోడ్ల)లో బాగంగా ఆర్ అండ్ బి అధికారులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రోడ్ల మరమ్మత్తు పనులను పర్యవేక్షించారు.అనంతరం రూ 4.9 లక్షలతో మల్లకాటి పల్లి నుండి బెస్తవారిపల్లి వరకు 11 కిలోమీటర్ల మేర చేపట్టిన రహదారుల మరమ్మతుల పనులను ప్యాచ్ వర్క్ పనుల్లో మంత్రి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ...2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలమయంగా మారడంతో, ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర రహదారుల మరమ్మత్తుల పునర్నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ 860 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.అలాగే రోడ్లు మరియు భవనాల, పరిశ్రమల,పర్యాటక శాఖలను మరియు వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేశారని వాటిని గాడిలో పెడుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు అందరూ నష్టపోయారన్నారు. పి పి.పి మోడల్ లో రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల అభివృద్ధి కోసం మూడు వేల కోట్లు వెచ్చించనున్నామని తెలిపారు. అలాగే భారత్ మాల కార్యక్రమంలో భాగంగా రూ 28 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రాయోజిత కార్యక్రమాల ద్వారా మొత్తంగా దాదాపుగా రాష్ట్రంలో రహదారులన్నింటికీ 70 వేల కోట్లతో మరమ్మత్తులు, అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారన్నారు. మొదటగా వృద్ధాప్య పెన్షన్లను 4000 కి పెంచి ఒకటో తేదీన ఇంటింటికి పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే మహిళలకు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను దీపావళి నుంచి మొదటి విడతగా మంజూరు చేయడం జరిగిందన్నారు. దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలందరికీ అందివ్వడం జరుగుతుందన్నారు.జిల్లాలో మొదటి దశలో 110 పనులకు గాను జిల్లాకు 15.97 కోట్లు నియోజకవర్గాల వారిగా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 657.635 కిలోమీటర్లు మేర రహదారుల్లో గుంతలను పూడ్చడం జరుగుతుందని తెలిపారు ఇప్పటివరకు 15 శాతం పనులు పూర్తి అయ్యాయని డిసెంబర్ చివరినాటికి పనులన్నీ పూర్తవుతాయని ఆయన తెలిపారు. రెండో దశలో 169 పనులకు గాను రూ 22.08 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు ఇందులో 830.47 కిలోమీటర్ల మేర రహదారులకు ఏర్పడిన గుంతలను పూరుస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని వీటిని వచ్చే సంక్రాంతి లోపల పూర్తి చేసి గుంతల రహిత రాష్ట్రంగా మారుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్ అండ్ బి ఈ ఈ నాగేశ్వర రెడ్డి,కడప ఆర్ అండ్ బి ఈ ఈ మాధవి,ఆర్డీవో ఇన్చార్జి వేంకటపతి, డీ.ఈ శేక్షావల్లి , ఏ.ఈ గంగి రెడ్డి, తహసీల్దార్ రమణమ్మ,ఒంటిమిట్ట మండల పార్టీ అధ్యక్షుడు నరసింహా రెడ్డి, సిద్ద వటం మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి,కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ వెంకట నరసయ్య,ఇతర అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో రూ.కోట్ల భూమి





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



- **రాయచోటిలో రెచ్చిపోతున్న భూ బకాసురులు**
- **అక్రమార్కుల చెరలో భూములు ప్రభుత్వ పోరంబోకు**
- **కూటమి ప్రభుత్వం వచ్చిన ఆగని ఆగడాలు**
- **పట్టించుకోని అధికారులు**
- **నిద్ర నటిస్తున్న అధికారులు**
- **అర్జీదారునికి బెదిరింపులు**

రాయల్ జర్నలిజం రాయచోటి నవంబర్ 28: రాయచోటి మండలం పెమ్మాడపల్లి గ్రామం ఇనాథ్ చెరువు దగ్గర గరుగుపల్లి మెయిన్ రోడ్డు ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూములు ఆక్రమణ కొనసాగుతోంది గత వైసిపి ప్రభుత్వం లో ఆ పార్టీ స్థానికులు ఆక్రమణకు తెగబడ్డారు గతంలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్న భూములను ఇప్పుడు దర్జాగా సాగు చేస్తున్నారని స్థానికులు చెప్తున్నారు గరుగుపల్లి ఇనాథ్ చెరువు దగ్గర సర్వేనెంబర్ 356-2 లో 2.94 ఎకరాలు వాగు పోరంబోకు భూమి ఉంది ఈ భూమి అనుకోని వసి బుల్ల భూమి ఉంది ఆ భూమిలో బోర్లు వేయడం పంటలు పండించడం జరుగుతుంది. ప్రభుత్వం సర్వేనెంబర్ సంబంధించి ప్రాంతంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన దీనిని వసీ వుల్ల తొలగించాడు , బరితెగింపునకు కొంతమంది స్థానిక సహకారం ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి అక్కడ ఉన్న కొంతమంది స్థానికులు కలెక్టర్ గారికి అర్జీ ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో దృష్టికి రావడంతో అక్కడికి విఆర్ఓ ను పంపడం జరిగింది వీఆర్వో పరిశీలించిన తర్వాత నిజం నిజమని తేలడంతో ఎంఆర్ఓ తెలియజేయడంది ఎమ్మార్వో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాడు అర్జీదారని పిలిపించి సంతకం పెట్టమని బెదిరిస్తున్నారు వీఆర్వో అర్జీదారుని ఇంటికి పదేపదే వస్తూ సంతకం పెట్టమని బెదిరిస్తున్నారు అజ్జిదారుడు ఎమ్మార్వో వివరణ అడగగా సదరు అర్జీ మేరకు పొలం మీదకు గ్రామ సర్వే గ్రామ రెవెన్యూ అధికారులకు కలిసి క్షేత్రస్థాయి రికార్డు పరిశీలించి సర్వే నిరసించగా గ్రామ రికార్డు మేరకు ఎంఆర్ పల్లి గ్రామ సర్వేనెంబర్ 356-4 లో విస్తీర్ణం 1.35 ఆర్ఎస్ఆర్ ప్రకారం ప్రభుత్వ భూమిగా నమోదయి ఉన్నది సదరు భూమి వసీవుల్లా అను ఇతను ఆక్రమించుకొనుటకు ప్రయత్నించగా సదరు వ్యక్తిని నిర్వహించడమైనది ప్రభుత్వ భూమి వాగు ఎవరైనా ఆక్రమించినా చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకొనిబడును అని వసీవుల్లా కు తేల్చి చెప్పి మరి ఇంకా మిగతా ఎవరైనా ప్రభుత్వ భూమి ఆక్రమించకూడదు హెచ్చరిక ఏర్పాటు చేయడమైనదిని వచ్చేదారునికి ఎండార్స్మెంట్ ద్వారా తెలియజేయడమైనది ఎమ్మార్వో అలా రాయడం జరిగింది అర్జీదారుడు దీని పరిశీలించగా అక్కడ మీరు ఏమి చేయలేదు ఎటువంటి బోర్డు అక్కడ నియమించలేదు వేసిన పంటలు వేసినట్లు ఉన్నాయి అని అర్జిదారుడు తెలిపారు అధికారులు ఇంకా వైసీపీ భూ బకాసురులు కొమ్ముకాస్తున్నారు అంటూ స్థానికులు వాపోతున్నారు

# వసతి గృహాల్లో మైనర్ రిపేర్లు చెప్పండి

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**




**శ్రీకాకుళం,**వసతి గృహాల్లో చిన్న చిన్న మరమ్మతులు ఉంటే తెలియజేయాలన్నారు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్స్, ఫీజు రీఎంబార్స్ మెంట్, భోజన ఖర్చులు, వసతి గృహాల్లో సమస్యలు, వంటి వాటిపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాల్లో ఉన్న సమస్యలను వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, వంటి వాటిపై వివరించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు పై వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఎటి డబ్ల్యూ ఓ శ్రీనివాసరావు గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలు, వంటి వాటిపై వివరించారు. మందస ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఖాళీగా ఉండడం పై కలెక్టర్ ఆరా తీశారు. వసతి భవనం చాలడం లేదని వార్డెన్ చెప్పగా కొత్త భవనానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. మందసలో బిసి హాస్టల్ కు ప్రభుత్వ భవనం ఉందని అందులో తక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలో ఉన్న విద్యార్థులను వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి భవనంలోకి మార్చి ఇరు విద్యార్థులను ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిపాలని బిసి సంక్షేమ అధికారి అనూరాధ చెప్పగా అలా కలపొచ్చని ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు కలెక్టర్ కు వివరించారు. ఆశ్రమ పాఠశాలల్లో ఇతర కులాలు ఉండొచ్చా లేదా అడుగగా ఉండొచ్చని ఎటిడబ్ల్యూఓ చెప్పారు. నాడు-నేడులో మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు ఎటిడబ్ల్యూఓ చెప్పారు. ఆ నిధులతో కొన్ని మరమ్మతులు చేపట్టినట్లు ఎటిడబ్ల్యూఓ కలెక్టర్ కు వివరించారు. హాస్టళ్లల్స్ ఉన్న ఒక్కో విద్యార్థికి ఎంత వస్తుందని కలెక్టర్ అడుగగా రూ. 1600 వస్తుందన్నారు. ఆ నిధులతో ఏమి పెడుతున్నారని అడుగగా విద్యార్థులకు పెట్టే మెనూపై వివరించారు. కమాటీ, కుక్కు, వాచ్ మన్ 203 రెగ్యులర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఎటిడబ్ల్యూఓ చెప్పారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి అనూరాధ మాట్లాడుతూ, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కూల్స్ పై కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ వసతి గృహాల మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. ప్రతిపాదనలు చూస్తానని కలెక్టర్ తెలిపారు. అవసరం ఉన్న చోట తుఫాను కేంద్రాలను వినియోగించ వచ్చని హాస్టల్స్ లేదా స్కూల్స్ కు వాడతారో అవసరానికి అనుగుణంగా వాడాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి వసతి భవనాలు మరమ్మతులకు జిల్లా కలెక్టర్ నిధులు నుండి పది లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. మరమ్మతులు చేపట్టడమైనదని డిడి వివరించారు. నిధులు మంజూరు చేసినందుకు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. హాస్టల్ వద్ద సైకిల్ షెడ్ కావాలని డిడి చెప్పగా అక్కడిక్కడే మంజూరు చేశారు. వసతి గృహాల్లో మరమ్మతులు పై వార్డెన్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా చిన్న చిన్న మరమ్మతులకు నిధులు మంజూరు చేస్తామన్నారు. అంతకంటే ఎక్కువ నిధులు అవసరం అనుకుంటే ప్రతిపాదనలు డిడికి పంపాలని తెలిపారు. ఓఎస్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఔట్ సోర్సింగ్ పై పోస్టులు నియామకానికి అనుమతి కావాలని బిసి సంక్షేమ అధికారి చెప్పగా లెటర్ పంపాలని ఆయన తెలిపారు. హాస్టళ్లల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్ లో ఉన్న సమస్యలను వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. వసతి భవనాలు సగం నిర్మాణంలో ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్స్ లలో ఫీజులు చెల్లించలేదని పరీక్ష హాల్ టిక్కెట్లు జారీ చేయని స్కూల్స్ పై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంపై దృష్టి సారించాలని సంక్షేమ అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్కాలర్షిప్ లు పొందేందుకు డిగ్రీ, పాలిటెక్నికల్, పిజి, ఇంజనీరింగ్ కళాశాలల్లో అర్హులైన 50948 ఎస్సీ, ఎస్టీ, బిసి, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ విద్యార్థులు ఉండగా ఇందులో ఫ్రెష్ 13740, రెన్యూవల్స్-37208 ఉన్నట్లు చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ ఫుల్ అయి బయటకు లీకేజీలు ఉన్నాయని వార్డెన్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా డిపిఓతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. శానిటేషన్, సెప్టిక్, డ్రైనేజీ సమస్యలు పై హాస్టల్ వార్డెన్లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్య పై దృష్టి సారిస్తామన్నారు. ఈ సమావేశంలో వెనుకబడి తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విశ్వమోహన్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఎటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు, సహాయ సంక్షేమ అధికారులు, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# నీటి సంఘాల ఎన్నికలు సమర్థంగా నిర్వహించాలి



రాయల్ జర్నలిజం,బాపట్ల ,నవంబర్ 28 : నీటి సంఘాల ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నీటి సంఘాల ఎన్నికల ఎన్నికల నిర్వహణపై జల వనరులు, రెవిన్యూ శాఖ అధికారులతో గురువారం కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు.ఆయకట్టు భూములలో పంటలు సాగు చేస్తున్న రైతులందరికీ ఓటు హక్కు ఉండాలని కలెక్టర్ చెప్పారు. డిసెంబర్ 8వ తేదీన నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల అధికారుల నియామకం, తదితర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు. పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సి సి ఆర్ సి కార్డుదారులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలోని అధికారులకు డివిజన్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఐదో తేదీన ఎన్నికల ప్రకటన జారీ చేయాలన్నారు. డిసెంబర్ 8వ తేదీన నీటి సంఘాల ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో 1,944 టెరిటోరియల్ కానిస్టెన్సీస్ ఉన్నాయన్నారు. ఇందులో ఒక్కొక్క సభ్యుడి ఎన్నిక జరగాలన్నారు. 170 నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు జరపాలన్నారు. డిసెంబర్ 11వ తేదీన 22 డిసి (కాల్వ కమిటీలు) ఎన్నిక జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 14వ తేదీన కె డబ్ల్యూ డి (పశ్చిమ కృష్ణ డెల్టా) ప్రాజెక్ట్ కమిటీకి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో



జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జల వనరుల శాఖ ఎస్ఈ అబూతలీమ్, ఈ ఈ వెంకటరత్నం, ఇంజినీరింగ్ అధికారులు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో రైతులకు ధీమా..



**విజయవాడ,:**ప్రకృతి వైపరీత్యాలతో పంట దిగుబడి నష్టపోయిన సందర్భంలో రైతుకు భరోసా కల్పించేలా వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)ను అమలుచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాతో కలిసి పీఎంఎఫ్‌బీవైపై జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీ, జిల్లాస్థాయి జాయింట్ కమిటీ, సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పంటల బీమా పథకం (రబీ 2024-25) పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడికి నష్టం వాటిల్లిన సందర్భంలో రైతుకు భరోసా కల్పించేలా వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు, రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ఉపయోగపడుతుందన్నారు. ఈ పంటల బీమా పథకాన్ని రైతులకు ఐచ్ఛికంగా వర్తింపజేయడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో పథకం ద్వారా పూర్తి ప్రయోజనం పొందే విషయమై రైతులకు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని, దిగుబడి ఆధారిత పథకం అమలు విధివిధానాలు, ఎంపిక చేసిన పంటలు, బీమా యూనిట్లు, ప్రీమియం రేట్లు, బీమా మొత్తం, పరిహారాన్ని లెక్కించే విధానం తదితర అంశాలను వివరించాలని అధికారులకు సూచించారు. రబీకి సంబంధించి పథకం అమలు కార్యాచరణలో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పథకం అమలుకు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వ్యవహరిస్తోందని వివరించారు. జిల్లాకు సంబంధించి వరికి గ్రామం యూనిట్‌గా, మొక్కజొన్నకు మండలం యూనిట్‌గా, శెనగలకు జిల్లా యూనిట్‌గా తీసుకోవడం జరుగుతుందన్నారు. వరి, మొక్కజొన్నలకు ఎకరాకు రూ. 42 వేలు బీమా మొత్తానికి రూ. 126 ప్రీమియం, శెనగలకు ఎకరాకు రూ. 28 వేలు బీమా మొత్తానికి రూ. 56 ప్రీమియం రైతులు చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకంలో చేరేందుకు వరికి డిసెంబర్ 31లోగా, మొక్కజొన్న, శెనగలకు డిసెంబర్ 15లోగా ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని వ్యవసాయశాఖ అధికారులు వివరించారు. పంట రుణం తీసుకుంటే సంబంధిత బ్యాంకు నేరుగా బీమా కంపెనీకి ప్రీమియం చెల్లిస్తుందని.. రుణం తీసుకోని రైతులు మాత్రం ప్రీమియంను సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్, సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ తదితర మార్గాల ద్వారా చెల్లించవచ్చన్నారు. ఈ విషయంలో గ్రామస్థాయిలోని రైతు సేవా కేంద్రాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ (ఎన్‌సీఐపీ) ద్వారా నేరుగా వెబ్‌సైట్లో/మొబైల్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. పథకానికి సంబంధించి పూర్తివివరాలకు రైతు సేవా కేంద్రాలు, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులను సంప్రదించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్.. అధికారులు, రైతులతో కలిసి ప్రకృతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని, ప్రకృతి వ్యవసాయంలో వివిధ పంటల్లో పురుగులు, తెగుళ్ల యాజమాన్య దీపికలను ఆవిష్కరించారు. సమావేశంలో ప్రగతిశీల రైతులు శీలంనేని సాంబశివరావు, ఉప్పుగుండ్ల మాధవరావు, జిల్లా ఇన్‌ఛార్జ్ వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, సీపీవో వై.శ్రీలత, గరికపాడు కేవీకే శాస్త్రవేత్త శివప్రసాద్, ఇరిగేషన్ డిప్యూటీ ఎస్ఈ కృష్ణప్రసాద్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి యు.సతీష్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ ఈనెల 30వ తేదీనే



రాయల్ జర్నలిజం,బాపట్ల ,నవంబర్ 28 : ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు డిసెంబర్ నెల నగదును ఈనెల 30వ తేదీన పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీపై జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికా రులతో స్థానిక కలెక్టరేట్ లో గురువారం ఆయన సమా వేశం నిర్వహించారు. టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎండీవోలు, తహసిల్దార్లతోను మాట్లాడారు. పింఛన్ నగదును ముందస్తుగా ఇస్తున్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియపరచాలని కలెక్టర్ చెప్పారు. డిసెంబర్ ఒకటో తేదీన ఆదివారం సెలవు రోజు కావడంతో ముందస్తుగానే నగదు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో ముందుగానే బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకోవాలని ఆదేశించారు. 30వ తేదీన పింఛన్ ఇస్తామనే విషయాన్ని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సచివాలయాల సిబ్బంది చెప్పాలన్నారు. సచివాలయాల సిబ్బంది క్షేత్రస్థాయిలో సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు పర్యవేక్షించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు సంబంధిత మండలాల్లోనే ఉండాలని ఆదేశించారు. ప్రతి గంటకు సమాచారాన్ని కలెక్టరేట్ కు చేరవేయాలన్నారు. ఎండిఓ ల లాగిన్ లో ఈ ప్రక్రియను పరిశీలించాలన్నారు. ఆటో ఫైలెట్ మోడల్ అధికారులు పనిచేయాలన్నారు. నూరు శాతం 30వ తేదీన పింఛన్ నగదు పంపిణీ చేయాలన్నారు. ఏదేని కారణంతో మిగిలిపోయిన పింఛన్లను రెండవ తేదీన సోమవారం పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. మిగిలిన సొమ్ము తక్షణమే ప్రభుత్వానికి పంపాలన్నారు. అధికారులు, సచివాలయాల సిబ్బంది క్రమశిక్షణతో మెలగాలన్నారు. పింఛన్ పంపిణీలో నగదు దుర్వినియోగం చేసినా, అక్రమాలకు పాల్పడినా క్రిమినల్ చర్యలు తీసుకుంటా మన్నారు. ఇటీవల పింఛన్ నగదు పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకున్నామన్నారు. అధికారులు నిర్లప్తం వహించరాదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పి డి పద్మజ, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో చంద్రబాబు పాలన: రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- ***బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు***
- ***ఏపీ చరిత్రలో ఎన్నడూలేని విధంగా రూ.39 వేల కోట్లు కేటాయింపు***
- ***విద్యతో పాటు స్వయం ఉపాధి పథకాలకు ప్రాధాన్యత***
- ***పోటీ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణలు: బీసీలను అణగదొక్కిన జగన్***
- ***జ్యోతీరావు పూలేకు మంత్రి సవిత ఘన నివాళులు***

**తిరుపతి,:** మహాత్మా జ్యోతీరావు పూలే స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని, ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో వెనుకబడిన తరగతుల వారికి రూ.39 వేల కోట్లపైగా నిధులు కేటాయించడమే ఇందుకు ఉదాహరణ అని, చంద్రబాబు రాకతో బీసీలకు మంచిరోజులు వచ్చాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందు వరుసలో ఉంటారన్నారు. అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని ఆమె కొనియాడారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతిరావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్న ఎన్టీఆర్...టీడీపీని స్థాపించి బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వాములు చేశారన్నారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఎన్టీఆర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు తన పాలనలో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీలు ఆర్థికంగా బలపేతమయ్యేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు.



**బీసీలను అణగ దొక్కిన జగన్:** రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారిని జగన్ తీవ్రంగా, అన్ని రకాలుగా అణగదొక్కారని మంత్రి సవిత మండిపడ్డారు. ఒకవైపు బీసీ సబ్ ప్లాన్ నిధులు పట్టించడమే కాకుండా మరో వైపు బీసీ బిడ్డల చదువుకు విఘాతం కలిగేలా నిర్ణయాలు తీసుకున్నారన్నారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ తరవాత వచ్చిన 70 నుంచి 80 శాతం భవనాలను కూడా పూర్తిగా నిలిపేశారన్నారు. హాస్టల్ విద్యార్థుల డైట్, కాస్మోటిక్ బిల్లులను సైతం చెల్లించలేదన్నారు. జగన్ కు ప్రభుత్వ కార్యాలయాలకు రంగుల వేయడంపై ఉన్న శ్రద్ధ భవనాల నిర్మాణాలు పూర్తి చేయడంపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీసీలకు మంచి రోజులొచ్చాయి:** మరోసారి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంతో బీసీలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని మంత్రి సవిత తెలిపారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల కాలంలోనే బీసీల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు. ఏపీ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో రూ.39 వేల కోట్లను సీఎం చంద్రబాబు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం బీసీ బిడ్డలకు బకాయి పడిన డైట్, కాస్మోటిక్ బిల్లులు చెల్లించామన్నారు. అసంపూర్తిగా నిలిచి పోయిన ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించామన్నారు. నూతనంగా ఎంజేపీ స్కూళ్ల నిర్మాణాలకు సీఎం చంద్రబాబు నిధులు కూడా మంజూరు చేశారన్నారు. మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న బీసీ అభ్యర్థుల కోసం బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో అన్ని జిల్లాలోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు. త్వరలో ఆన్ లైన్ లోనూ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. సివిల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యే బీసీ అభ్యర్థుల కోసం త్వరలో శిక్షణా తరగతులు ప్రారంభించబోతున్నామన్నారు. బీసీ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఎంఎస్ఎంఈ, ఏపీ ఖాదీ గ్రామీణ బోర్డు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతో, పాటు బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాది కోసం సబ్సిడీ రుణాలు కూడా అందించనున్నట్లు మంత్రి తెలిపారు. బీసీ అభ్యున్నతి కోసం ఒక వైపు విద్యకు, మరోవైపు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేవారికి శిక్షణ, ఇంకో వైపు ఆర్థిక చేయూత కలిగేలా స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అంతకుముందు రాష్ట్ర బీసీ సంక్షేమా శాఖ మంత్రి సవితను జిల్లా వెనుకబడిన తరగతుల శాఖాధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంక్షేమ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్ట్ కేసుల పర్యవేక్షణకు జిల్లా లీగల్ సెల్ ఏర్పాటు



**విజయనగరం :** హై కోర్ట్, జిల్లా కోర్ట్ లలో ఫైల్ అయిన కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి, కంటెంప్ట్ లు పడకుండా అవసరమగు కౌంటర్లను వేయడానికి జిల్లా స్థాయి లీగల్ సెల్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్ తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ పి.మురళీ కృష్ణ ను నోడల్ అధికారిగా నియమిస్తూ సహాయకులుగా డిప్యూటీ తహసిల్దార్లను ఎం. ఉమా, సి.హెచ్ రాజేశ్వరి , జూనియర్ అసిస్టెంట్ ఏ శివ సాయి కిరణ్ లను, లైజన్ అధికారిగా టి.రామకృష్ణ, సూపరింటెండెంట్ లను నియమించారు. జిల్లా కలెక్టర్ గురువారం తన ఛాంబర్ లో లీగల్ సెల్ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలను జారీ చేసారు. కోర్ట్ వెబ్సైటు లో ప్రతి రోజు తనిఖీ చేసి జిల్లాకు సంబంధించి రెవిన్యూ, ఇతర శాఖలకు చెందిన కేసులేమైనా నమోదైనవా, కోర్ట్ ఆర్డర్స్ పడ్డయా అనే విషయాలను తనిఖీ చేసి ప్రింట్ లు తీసి సంబంధిత శాఖలకు వెంటనే పంపాలని నోడల్ అధికారికి సూచించారు. అలాగే, సంబంధిత జి.పి కు ఇన్ స్ట్రక్షన్ ను పంపించి కాపీ ను కలెక్టర్ కు పంపాలని తెలిపారు. కోర్ట్ ఆర్డర్స్ పడితే సంబంధిత అధికారులతో వెంటనే కౌంటర్ ఫైల్ చేసేలా చూడాలని, కంటెంప్ట్ కు అవకాశం ఇవ్వకూడదని తెలిపారు. నిర్దేశిత ప్రోఫార్మ తయారు చేసి కేసులకు సంబంధించిన సమాచారాన్ని సమర్పించడానికి వీలుగా అధికారులందరికీ ఈ రోజే పంపించాలని, ప్రతి శనివారం జిల్లా మొత్తం కేసుల వివరాలను తనకు సమర్పించాలని, సోమవారం పిజిఆర్ఎస్ లో హెచ్.ఓ.డి ల తో కేసు ల పై సమీక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశం లో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, డిప్యూటీ కలెక్టర్ మురళీ కృష్ణ , డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

## విజయవాడ దుర్గమ్మ హుండీకి కళ్లు చెదిరే ఆదాయం.. ఎన్ని కోట్లంటే!



అమరావతి : విజయవాడ దుర్గమ్మకు మరోసారి కాసుల వర్షం కురిసింది. బుధవారం ఆలయంలో అమ్మవారికి భక్తులు హుండీలలో సమర్పించిన కానుకల్ని లెక్కించారు. 52 హుండీల్లో కానుకల్ని లెక్కించగా.. రూ. 3.8 కోట్లు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. అంతేకాదు బంగారం, వెండితో పాటుగా విదేశీ కరెన్సీ కూడా కానుకల రూపంలో వచ్చాయి. కానుకల లెక్కింపుల్ని ఆలయ ఈవో రామారావు దగ్గరు పర్యవేక్షించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గామల్లేశ్వర స్వామి వార్లకు మరోసారి భారీగా ఆదాయం సమసూరింది. దుర్గమ్మ ఆలయంలో ఉన్న మల్లికార్జున మహా మండపం ఆరో అంతస్తులో హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. సీసీ కెమెరాల కానుకల లెక్కింపును ఈవో రామారావు, డిప్యూటీ ఈవో రత్నంరాజు పర్యవేక్షించారు. మొత్తం 52 హుండీల్లో కానుకలను లెక్కించగా.. నగదు రూపంలో రూ. 3,80,77,021 ఆదాయం వచ్చింది. అలాగే భక్తులు సమర్పించిన కానుకలతో పాటు 559 గ్రాముల బంగారం, 7.620 కిలోల వెండి వస్తువులు మొక్కుల రూపంలో చెల్లించారు. విదేశీ కరెన్సీ విషయానికి వస్తే.. యూఎస్ఏ డాలర్లు 615, ఆస్ట్రేలియా డాలర్లు 55, ఇంగ్లాండ్ పౌండ్లు 30, కెనడా డాలర్లు 25, సౌదీ రియాల్స్ 19, సింగపూర్ డాలర్లు 10, కువైట్ దీనార్లు 7 హుండీల్లో సమర్పించినట్లు దేవస్థానం అధికారులు తెలిపారు.విజయవాడ దుర్గమ్మ ఆలయం దేశంలోనే ఎక్కువమంది భక్తులొచ్చే పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా ఉంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుతీరిన శ్రీదుర్గామల్లేశ్వరస్వా మివార్ల ఆలయం రాష్ట్రంలో రెండో అతిపెద్దది. ప్రతి ఏటా దర్శనానికి కనీసం కోటిన్నర మందికి భక్తులు తరలివస్తారు. ఏడాదికి రూ.100 కోట్లకు పైగానే ఆదాయం వస్తోంది. దసరా సమయంలో, ఇతర పర్వదినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా కనిపిస్తుంది. అయితే దుర్గమ్మ ఆలయంలో భక్తుల కోసం మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.మరోవైపు విజయవాడ పశ్చిమ బైపాస్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. కీలకమైన సూరాయపాలెం నుంచి వెంకటపాలెం దాకా కృష్ణా నదిపై చేపట్టిన వంతెన నిర్మాణం దాదాపుగా పూర్తయింది. ప్రధానంగా వారధికి ఓ వైపు అం చులు, బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంది అని అధికారులు చెబుతు న్నారు. ప్రస్తుతం కొత్త వంతెన పైనుంచి రాజధానికి అవసరమైన నిర్మాణ సామగ్రిని వెంకటపాలెం వరకు తీసుకెళు తున్నారు. వెంకటపాలెం నుంచి కాజా దాకా రోడ్డు పనులు కూడా జరుగు తున్నాయి. ఈ పనులూ పూర్తయితే గుంటూరు నుంచి వచ్చే వాహనాలు విజయవాడలోకి వెళ్లకుండానే వంతెన మీదుగా నేరుగా హైదరాబాద్ హైవేకి చేరుకోవచ్చు అంటున్నారు.

## చిత్తూరు: గోమాతకు ఆరు గంటలు నరకం.. మృత్యువుతో పోరాడి గెలిచింది

అమరావతి :: చిత్తూరు జిల్లాలో ఓ గోమాత ప్రత్యక్ష నరకం అనుభవి ంచింది.. మేత కోసం పొలం వైపు వెళ్లగా.. అక్కడ ఆవు ప్రమాదవశాత్తు పాత నూతిలో కూరుకుపోయింది. రెండు గంటలపాటు బయటికొచ్చేం దుకు ప్రయత్నించగా.. బయటకు రావడానికి వీలు కాలేదు. శక్తినంతా కూడగట్టుకుని మృత్యువుతో పోరాడటంతో ఆ మూగజీవి ఊపిరి నిలిచింది. జేసీబీ సాయంతో అందరూ కలిసి ఆ ఆవును జాగ్రత్తగా బయటకు తీయడంతో ఊపిరి పీల్చుకున్నారు.ఓ గోమాత ఆరు గంటల సేపు నరకం అనుభవించింది.. మృత్యువుతో పోరాడి గెలిచింది. చిత్తూరు జిల్లా చౌడేపల్లె మండలం దిగువపల్లె పంచాయతీ అప్పినేపల్లెకి చెందిన చంద్రాకు పాడి ఆవు ఉంది.. ఆ గోమాత ఊరి శివార్లలో పొలం వైపు మేత మేసేందుకు వెళ్లింది. అయితే అక్కడ ఒకచోట చుట్టూ ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు, వాటి మధ్య పురాతనమైన నుయ్యి ఉంది. అక్కడ మేత మేస్తుండగా ఆ పాడుబడ్డ నూతిలో ఆవు వెనుక కాళ్లు దిగుబడిపో యాయి. పాపం ఆ గోమాతకు ఊపిరి ఆడలేదు.. కనుగుడ్లు తేలిసింది. ఆవు నిటారుగా ఆ నూతిలో కూరుకుపోయిన పరిస్థితి.ఆవు అరుపులు విని యజమాని చంద్ర అక్కడికి వెళ్లారు.. అప్పటికే ఆవు బయటకు వచ్చేందుకు ప్రయత్నించినా పలితం లేకుండా పోయింది. రెండు గంటల పాటూ ఆవు బయటకు వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. కానీ బావి ఇరుకుగా ఉండటంతో బయటకు రాలేకపోయింది. ఓవైపు ఊపిరి కూడా ఆడని పరిస్థితి.. అలానే మృత్యువుతో పోరాడింది. అతి కష్టం మీద ఊపిరి పీలుస్తూ దీనంగా చూసింది. ఆవు యజమాని చంద్ర వెంటనే గ్రామ సర్పంచ్‌తో పాటూ స్థానికులకు విషయం చెప్పాడు. వెం టనే అందరితో కలిసి సహాయ చర్యలు చేపట్టారు. చివరికి జేసీబీని తె ప్పించి.. దాదాపు ఆరు గంటలపాటు తీవ్రంగా శ్రమించి ఆవును బయ టకు తీశారు. ఆ ఆవు సురక్షితంగా నూతి నుంచి బయటకు తీయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. నూతిలో ఇరుక్కుపోయిన ఆ ఆవు ఊపిరి ఆడకపోయినా సరే అలాగే మృత్యువుతో పోరాడింది.. చివరికి గెలిచింది.

### పుత్తూరులో రోడ్డు ప్రమాదం

పుత్తూరు సమీపంలో ఆవును తప్పించబోయి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కాగా మరో తొమ్మిది మందికి గాయాలయ్యాయి. పుత్తూరు, నారాయణవనం మండలాలకు చెందినవారు కార్వేటినగరం మండలం కేఎంపురం దళితవాడలో ఓ వ్యక్తి చనిపోవడంతో అక్కడకు వెళ్లారు. అక్కడ సాయంత్రం దహన క్రియలు ముగిశాక అందరూ ఆటోలో బయల్దేరారు. తిరిగి వస్తుండగా.. శాంతిపురం వద్ద అడ్డుగా వచ్చిన ఆవును తప్పించేందుకు డ్రైవర్ ప్రయత్నించడంతో ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో తిమ్మాపురానికి చెందిన శంకర్, నారాయణవనం మండలం బ్రాహ్మణ తంగాల్ గ్రామానికి చెందిన నాగజ్యోతికి తీవ్ర గాయాలు అయ్యాయి.

# విశాఖ వెళ్లే పర్యాటకులకు అద్భుత అవకాశం.. అడ్వంచర్ స్పోర్ట్స్‌తో సరికొత్త థ్రిల్

విశాఖపట్నం: విశాఖ నగరంలో పర్యాటక ప్రాంతమైని కైలాసగిరిపై రాష్ట్రంలోనే మొదటిసారి ఏర్పాటుచేసిన అడ్వంచర్ స్పోర్ట్స్ జోన్ అందుబాటులోకి వచ్చింది. సుమారు రూ.2 కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన జిప్ లైనర్, స్కై సైక్లింగ్‌ను వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కమిషనర్ విశ్వనాథన్ ప్రారంభించారు. థ్రిల్లింగ్ ఎక్స్ పీరియన్స్ అంటున్న పర్యాటకులు. ఈ అడ్వంచర్ స్పోర్ట్స్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నంవా సులకు, పర్యాటకులకు వీఎంఆర్‌డీఏ సరికొత్త అనుభూతిని అందిస్తోంది. నగరంలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన కైలాసగిరిపై అడ్వంచర్ స్పోర్ట్స్ ప్రాజెక్టును ప్రారంభించింది. రెండు కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయగా.. జిప్ లైనర్, స్కై సైక్లింగ్ రెండింటిని అందుబాటులోకి వచ్చాయి. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్‌లు ప్రారంభించారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ జిప్‌లైనర్‌పై ప్రయాణించారు. విశాఖపట్నానికి అక్టోబర్ నుంచి ఫిబ్రవరి వరకు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. సహజసిద్ధమైన ప్రకృతి అందాలకు నెలవైన అరకు, లంబసింగి, వంజంగి వంటి హిల్ లాక్ ఏరియాలతో పాటు పొడవైన నీలి సముద్రపు అందాలను చూడటానికి వస్తుంటారు. అలాగే భీమిలి, యారాడ, ఆర్కే బీచ్, రుషికొండ బీచ్‌లకు పర్యాటకుల తాకిడి ఉంటుంది. ఈ క్రమంలోనే విశాఖ మెట్రో రీజియన్ డెవలప్ మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో



